Adda247 PUBLICATIONS

# ఆంధ్రప్రదేశ్ జాగ్రఫీ

నూతన సిలబస్ ఆధారంగా
చాప్టర్ వైస్ పూర్తి సమాచారం



APPSC Group 1, 2, 3 & 4, APPSC Junior lecturer,degree lecturer, polytechnic lecturer, AP Grama Sachivalayam, AP police SI & Constable, APPSC FBO,, APPSC HWO,

## CONTENTS


1. ఆంధ్రప్రదేశ్ ఉనికి-విస్తరణ ..... 03
2. ఆంధ్రప్రదేశ్ నైసర్గిక స్వరూపం ..... 08
3. ఆంధ్రప్రదేశ్ భౌమ స్వరూపం ..... 12
4. ఆంధ్రప్రదేశ్ నదీ వ్యవస్థ ..... 14
5. ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల సౌకర్యాలు, ..... 20
6. ఆంధ్రప్రదేశ్ శీతోష్ణస్థితి ..... 38
7. ఆంధ్రప్రదేశ్ -నేలలు ..... 43
8. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయం ..... 47
9. పశు సంపద మత్స్య సంపద ..... 60
10. ఆంధ్రప్రదేశ్ అడవులు వన్యమృగ సంపద ..... 64
11. ఆంధ్రప్రదేశ్ శక్తి వనరులు ..... 72
12. ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు ..... 77
13. ఆంధ్రప్రదేశ్ రవాణా సౌకర్యాలు ..... 86
14. ఆంధ్రప్రదేశ్ ఖనిజ సంపద ..... 93
15. ఆంధ్రప్రదేశ్లోని నూతన జిల్లాల సమాచారం ..... 98

పాఠ్యాంశం

# 01 ఆంధ్రప్రదేశ్ ఉనికి మరియు విస్తరణ

- ఆంధ్రప్రదేశ్ దక్షిణ భారతదేశంలో ఒక రాష్ట్రం మరియు ద్రవిడియన్ రాష్ట్రాలలో ఒక భాగం
- ఇది భారతద్వీప కల్ప పీఠభూమిలో తూర్పు మరియు ఆగ్నేయాన విస్తరించి బంగాళాఖాతానికి ఆనుకొని వున్న రాష్ట్రం.
- పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష ఫలితంగా 1953 అక్టోబర్ 1న మద్రాస్ రాష్ట్రంలోని తెలుగు జిల్లాలతో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. దీనికి కర్నూలు రాజధానిగా వుండేది.
- మొదటి రాష్ట్రాల పునర్వవస్థీకరణలో (మొదటి ఎస్ఆర్ సి) భాగంగా ఏర్పాటు చేయబడిన ఫజల్ అలీ కమీషన్ నివేదిక ప్రకారం మొదటి భాషా ప్రయుక్త రాష్ట్రంగా అప్పటి వరకు ఉన్న హైదరాబాద్ రాష్ట్రంలోని 8 జిల్లాలను కలుపుకొని ఆంధ్రప్రదేశ్ 1956 నవంబర్ 1న ఏర్పడింది.
- 2011లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం జరుగుతున్న తెలంగాణా ఉద్యమం తీవ్రరూపం దాల్చగా చివరికి తెలంగాణ 10 జిల్లాలను ప్రత్యేక రాష్ట్రంగా 2014 జూన్ 2న ఏర్పాటు చేయగా మిగిలిన కోస్తా జిల్లాలు 9, రాయలసీమ జిల్లాలు 4 లను కలిపి 13 జిల్లాలతో అవశేష ఆంధ్రప్రదేశ్ 2014 జూన్ 2 నుండి నవ్యాంధ్ర ప్రదేశ్ గా కొనసాగుతున్నది.

**ఉనికి:** ఈ రాష్ట్రం దక్షిణ భారతదేశంలో, ద్వీపకల్ప పీఠభూమిలో ఉత్తర అక్షాంశాలు, తూర్పు రేఖాంశాలలో విస్తరించి ఉంది.

- ఈ రాష్ట్రంలో కాకినాడ మీదుగా భారత కాల ప్రామాణిక రేఖ 82 1/2 తూర్పు రేఖాంశం పోతున్నది.
- దీని దక్షిణ చివర 12° 37 ఉత్తర అక్షాంశాలు నుండి ఉత్తర చివర 19° 10 ఉత్తర అక్షాంశాల వరకు, పశ్చిమ చివర 76° 47) తూర్పు రేఖాంశాలు నుండి తూర్పు చివర 84°50' తూర్పు రేఖాంశాల వరకూ విస్తరించి వుంది.
- రాష్ట్ర వైశాల్యం: 2014 జూన్ 2 నాటికి అవశేష ఆంధ్రప్రదేశ్ వైశాల్యం 1, 60, 204 చ.కి.మీ. జాతీయ ప్రాజెక్టుగా కేంద్రం ప్రకటించిన పోలవరం ప్రాజెక్టు వల్ల నిర్వాసితులుగా నిర్ణయించబడిన ఖమ్మం జిల్లాలోని 7 మండలాల్లోని 327 గ్రామాలను ఆంధ్రప్రదేశ్ లో 2014 జులై 17న కలిపిన తరువాత రాష్ట్ర వైశాల్యం 1, 62, 967 చ.కి.మీ. కు పెరిగింది. దీనితో ఈ రాష్ట్ర వైశాల్యం 4.96%తో 8వ స్థానాన్ని కలిగి వుంది.

| | |
|---|---|
| అవశేష ఆంధ్రప్రదేశ్ వైశాల్యం | 1, 60, 204 చ.కి.మీ. |
| ఖమ్మం జిల్లా నుంచి కలపబడిన 327 | |
| గ్రామాల వైశాల్యం | 2, 763 చ.కి.మీ. |
| మొత్తం వైశాల్యం | 1, 62, 967 చ.కి.మీ. |

**ఆంధ్రప్రదేశ్ లో కలపబడిన తెలంగాణ ప్రాంతాలు:**

- జాతీయ ప్రాజెక్టుగా కేంద్రం ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ లోని పశ్చిమగోదావరి జిల్లాల్లో నిర్మించబడుతున్న పోలవరం ప్రాజెక్టువల్ల ఖమ్మం జిల్లాకు సంబంధించి 7 మండలాల్లోని 327 ముంపు గ్రామాలను ఆంధ్రప్రదేశ్ లో కలిపారు.
- **అవి పూర్తిగా కలపబడిన మండలాలు:** 1. వేలేరుపాడు (21 గ్రామాలు) 2. చింతూరు (89 గ్రామాలు), 3. వి.ఆర్.పురం (62 గ్రామాలు), 4. కుకునూరు (20 గ్రామాలు), 5. కూనవరం (56 గ్రామాలు)
- **పాక్షికంగా కలపబడిన మండలాలు:**

**1) భద్రాచలం** (21 గ్రామ పంచాయితీలు, 73 రెవెన్యూ గ్రామాలు), 2) బూర్గంపాడు (4 గ్రామ పంచాయితీల్లోని, 6 రెవెన్యూ గ్రామాలు)

- ఫలితంగా మొత్తం 7 మండలాల్లోని 87 గ్రామపంచాయితీల్లోని 327 గ్రామాలు కోల్పోవలసి వచ్చింది. ఖమ్మంలో 5 మండలాలు కోల్పోవడం వల్ల ఇపుడు 41 మండలాలు ఉన్నాయి.

- ఈ ఏడు మండలాల వైశాల్యం 3, 063.81 చ.కి.మి. ఎ.పి.లో కలపబడిన వైశాల్యం 2, 762.90 చ.కి.మీ. ఇంతకుముందు ఖమ్మం వైశాల్యం 16, 029 చ.కి.మీ., ప్రస్తుత ఖమ్మం వైశాల్యం 13, 266.12 చ.కి.మీ. వుంది.
- **తూర్పు గోదావరిలో కలపబడిన మండలాలు:** చింతూరు, వి.ఆర్.పురం, కూనవరం, భద్రాచలంలో కొంత భాగం.
- **పశ్చిమ గోదావరిలో కలపబడిన మండలాలు:** వేలేరుపాడు, కుకునూరు, బూర్గంపాడులో కొంత ప్రాంతం. వీటివల్ల చింతూరుతో గల ఒరిస్సా సరిహద్దును ఖమ్మం జిల్లా కోల్పోయింది. కాబట్టి ఖమ్మం ఛత్తీస్ ఘడ్ తోను, ఎపితోనూ సరిహద్దుగా కలిగివుంది.

**ఎ.పి.లోని తూ.గో.జిల్లాకు తరలించబడిన గ్రామాలు:**

| **మండలం** | **గ్రామాలు** | **కలపబడిన జనాభా** |
|---|---|---|
| చింతూరు | 89 | 40, 725 |
| వి.ఆర్.పురం | 62 | 25, 597 |
| కూనవరం | 56 | 26, 245 |
| భద్రాచలం | 73 (పాక్షికంగా) | 38, 961 |

**ఎ.పి.లోని ప.గోదావరి జిల్లాకు తరలించబడిన గ్రామాలు**

| **మండలం** | **గ్రామాలు** | **కలుపబడిన జనాభా** |
|---|---|---|
| వేలేరు పాడు | 21 | 22, 882 |
| కుకునూరు | 20 | 28, 392 |
| బూర్గంపాడు | 6 (పాక్షికంగా) | 7, 502 |
| మొత్తం | 327 | 1, 90, 304 |

**ఏ రాష్ట్రంతో ఏ జిల్లాలు సరిహద్దు:**

| **రాష్ట్రం** | **జిల్లాలు** |
|---|---|
| 1. తమిళనాడుతో: | చిత్తూరు, నెల్లూరు (2) |
| 2. ఒడిశాతో: | శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి (4) |
| 3. ఛత్తీషడ్: | తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి (2) |
| 4. తెలంగాణతో: | తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, , కర్నూలు(6) |
| 5. కర్నాటకతో: | కర్నూలు, అనంతరపురం, చిత్తూరు (3) |

**సరిహద్దులు:**

| **దిక్కులు** | **రాష్ట్రాలు** |
|---|---|
| 1. ఉత్తరాన | ఒడిశా, ఛత్తీస్ ఘడ్, |
| 3. వాయవ్యాన | తెలంగాణా |
| 4. పశ్చిమ, నైఋతి వైపున | కర్ణాటక |
| 5. దక్షిణాన | తమిళనాడు |
| 6. తూర్పున | బంగాళాఖాతం వున్నాయి. |

**ఏ జిల్లాలు ఏ రాష్ట్రాలతో సరిహద్ద కలిగివున్నాయి:-**

| **జిల్లా** | **రాష్ట్రం** |
|---|---|
| 1. శ్రీకాకుళం: | ఒడిశాతో |
| 2. విజయనగరం: | ఒడిశాతో |
| 3. విశాఖపట్నం: | ఒడిశాతో |
| 4. తూర్పుగోదావరి: | ఒడిశా, ఛత్తీస్ఘడ్ |
| 5. పశ్చిమ గోదావరి: | ఛత్తీస్ఘడ్, తెలంగాణా |
| 6. కృష్ణా | తెలంగాణాతో |
| 7. గుంటూరు: | తెలంగాణాతో |
| 8. ప్రకాశం: | తెలంగాణాతో |
| 9. కర్నూలు: | తెలంగాణా, కర్ణాటకలతో |
| 10. అనంతపురం: | కర్ణాటకతో |
| 11. చిత్తూరు: | కర్ణాటక, తమిళనాడులతో |
| 12. నెల్లూరు: | బంగాళాఖాతం, తమిళనాడులతో |
| 13. కడప: | భూ సరిహద్దు జిల్లా |

**జిల్లాలతో సరిహద్దులు:-**

| జిల్లా పేరు | సరిహద్దు పంచుకుంటున్న జిల్లాలు ఎన్ని | పంచుకుంటున్నాయి |
|---|---|---|
| 1. శ్రీకాకుళం: | విజయనగరంతో | (1) |
| 2. విజయనగరం: | శ్రీకాకుళం, విశాఖపట్నంలతో | (2) |
| 3. విశాఖపట్నం: | విజయనగరం, తూర్పు గోదావరిలతో | (2) |
| 4. తూర్పు గోదావరి: | విశాఖపట్నం, పశ్చిమ గోదావరిలతో | (2) |
| 5. పశ్చిమ గోదావరి: | తూర్పు గోదావరి, కృష్ణాలతో | (2) |
| 6. కృష్ణా: | పశ్చిమ గోదావరి, గుంటూరులతో | (2) |
| 7. గుంటూరు: | కృష్ణా, ప్రకాశంలతో | (2) |
| 8. ప్రకాశం: | గుంటూరు, కర్నూలు, కడప, నెల్లూరులతో | (4) |
| 9. నెల్లూరు: | ప్రకాశం, కడప, చిత్తూరులతో | (3) |
| 10. కర్నూలు: | అనంతపురం, కడప, ప్రకాశంలతో | (3) |
| 11. అనంతపురం: | కర్నూలు, కడప, చిత్తూరులతో | (3) |
| 12. చిత్తూరు: | అనంతపురం, కడప, నెల్లూరులతో | (3) |
| 13. కడప: | ప్రకాశం, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, నెల్లూరులతో | (5) |

**2016 అక్టోబరు 11న తెలంగాణలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేసిన తరువాత ఎపితో**
**మారిన సరిహద్దు జిల్లాలు**
**తూ.గోదావరితో:** కొత్తగూడెం
**ప.గోదావరితో:** కొత్తగూడెం, ఖమ్మం
**కృష్ణాతో:** ఖమ్మం
**గుంటూరుతో:** సూర్యాపేట, నల్గొండ
నాగర్ కర్నూలు
**ప్రకాశంతో:** నాగర్కర్నూలు
**కర్నూలుతో:** వనపర్తి, గద్వాల

**జనాభా:**

- అవశేష ఆంధ్రప్రదేశ్ జనాభా : 4, 93, 83, 799
- ఖమ్మం నుంచి 327 గ్రామాలను
- తరలించగా చేరిన జనాభా: 1, 91, 304
- మొత్తం జనాభా: 4, 95, 77, 103
- రాష్ట్ర జనాభా దేశ జనాభాలో 4. 10%తో 10వ స్థానాన్ని కలిగి వుంది.
- పురుష జనాభా 2.48 కోట్లు
- స్త్రీల జనాభా 2.47 కోట్లు

2010లో తెలంగాణ అంశంపై శ్రీకృష్ణ కమిటీని నియమించగా కమిటీ 6 ప్రతి పాదనలు చేసింది. తరువాత తెలంగాణ అంశం అనేక మలుపులు తిరిగి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటును 2013, అక్టోబరు 3న కేంద్రమంత్రి మండలి ఆమోదించింది. 2014 ఫిబ్రవరి 18న, లోకసభ తెలంగాణ ఏర్పాటు బిల్లును (ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్) ఆమోదించగా, ఫిబ్రవరి 20న రాజ్యసభ ఆమోదించింది. తెలంగాణ ఏర్పాటు బిల్లుపై 2014 మార్చి 1న, రాష్ట్రపతి ఆమోదం లభించింది. 2014 జూన్ 2న అపాయింటెడ్ డే (అమలులోకి వచ్చిన రోజు)గా, 29వ రాష్ట్రంగా తెలంగాణ, అవశేష ఆంధ్రప్రదేశ్-ఆంధ్ర ప్రదేశ్ గా మనుగడలో వుంది.

**వైశాల్యంలో పెద్ద జిల్లాలు:**

1. అనంతపురం (19.1 వేల చ.కి.మీ)
2. కర్నూల్ (17.7 వేల చ.కి.మీ.)
3. ప్రకాశం (17.6 వేల చ.కి.మీ.)

**వైశాల్యంలో చిన్న జిల్లాలు:**

1. శ్రీకాకుళం (5.8 వేల చ.కి.మీ.)
2. విజయనగరం (6.5 వేల చ.కి.మీ.)
3. పశ్చిమ గోదావరి (8.5 వేల చ.కి.మీ.)

**జనాభాలో పెద్ద జిల్లాలు:**

1. తూర్పు గోదావరి (52.8 లక్షలు)
2. గుంటూరు (48.8 లక్షలు)
3. కృష్ణా (45.1 లక్షలు)

**జనాభాలో చిన్న జిల్లాలు:**

1. విజయ నగరం (23.4 లక్షలు)
2. శ్రీకాకుళం (27.0 లక్షలు)
3. వైఎస్సార్ కడప (28.8 లక్షలు)

**జన సాంద్రత అత్యధికంగా:**

1. కృష్ణా (518 మంది)
2. పశ్చిమ గోదావరి (470 మంది)
3. అనంతపురం (213 మంది)

ఆంధ్రప్రదేశ్ జన సాంద్రత 1 చ.కి.మీ. 304 మంది వున్నారు.

**జిల్లాలు:**

1956లో ఆంధ్రప్రదేశ్ అవతరించే నాటికి 20 జిల్లాలు వుండేవి. తరువాత 1970 ఫిబ్రవరి 2న ప్రకాశం జిల్లా, 1978 ఆగస్టు 12న రంగారెడ్డి జిల్లా, 1979 జూన్లో విజయనగరం జిల్లా ఏర్పడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 23 జిల్లాలతో ఉండేది. 10 జిల్లాలతో తెలంగాణా రాష్ట్రం 2014 జూన్ 2న ఏర్పడగా అవశేష ఆంధ్రప్రదేశ్ లో 13 జిల్లాలు మిగిలాయి. ఇందులో 9 కోస్తా జిల్లాలు, 4 రాయలసీమ జిల్లాలు వున్నాయి.

**మండల వ్యవస్థ:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి వరకూ ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడించి తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే 1985 మే 25న అప్పటి వరకూ ఉన్న 305 తాలూకాల తాలూకా వ్యవస్థని రద్దు చేసి 1104 మండలాలుగా ఏర్పాటు చేశారు. అది తరువాత 1125 కు పెంచబడ్డాయి. వీటిలో ప్రస్తుతం నవ్యాంధ్ర ప్రదేశ్ లో 670 మండలాలు కొనసాగుతున్నాయి. వీటిలో 12, 918 గ్రామ పంచాయితీలు, 17, 363 గ్రామాలు కొనసాగుతున్నాయి. 35, 000 నుండి 50, 000 వరకు జనాభా గల ప్రాంతాన్ని ఒక మండలంగా నిర్ణయిస్తారు.

# 02 ఆంధ్రప్రదేశ్ నైసర్గిక స్వరూపం

- నైసర్గికంగా ఆంధ్రప్రదేశ్ దక్కన్ పీఠభూమిలో భాగం.
- దక్కన్ పీఠభూమిలో ఆగ్నేయ భాగమే ఆంధ్రా పీఠభూమిగా పిలవబడేది. ఇందులోని తెలంగాణ పీఠభూమి ప్రత్యేక రాష్ట్రంగా అవతరించింది.
- మిగిలిన రాయలసీమ నాలుగు జిల్లాలు పీఠభూమిలో భాగంగా వున్నాయి. ఆంధ్రప్రదేశ్ ని నైసర్గికంగా మూడు ప్రాంతాలుగా విభజించవచ్చును. అవి

1. తూర్పు తీర మైదానం
2. తూర్పు కనుమలు
3. పీఠభూమి ప్రాంతం

**1. తూర్పు తీర మైదానం:**

- ఇది తూర్పు కనుమలకు, బంగాళాఖాతానికి మధ్య విస్తరించి వుంది.
- ఇది శ్రీకాకుళం నుంచి నెల్లూరులోని పులికాట్ సరస్సు వరకు 974 కి.మీ. పొడవున వ్యాపించి ఉంది. ఈ తీరం సముద్ర మట్టం నుండి 0-150 మీటర్ల ఎత్తులో వుంది.
- ఈ మైదానం గోదావరి, కృష్ణా నదుల మధ్య ఎక్కువ వెడల్పు, 160 కి.మీ. వెడల్పు కలిగి వుంది. ఉత్తరాన శ్రీకాకుళంలో నాగావళి, వంశధార నదుల ముఖద్వారాల వద్ద 19 కి.మీ. వెడల్పు కలిగి వుంది.
- దక్షిణాన నెల్లూరు జిల్లాలో పులికాట్ సరస్సు వద్ద 22 కి.మీ. వెడల్పు కలిగి వుంది. కృష్ణా, గోదావరి నదుల ముఖ ద్వారాల వద్ద ఒండ్రుమట్టితో ఏర్పడిన డెల్టా మైదానాలు అతి సారవంతమైనవి. సాధారణంగా నదులు సముద్రంలో కలిసే నదీ ముఖ ద్వారాల వద్ద కొన్ని పాయలుగా చీలిపోయి వాటి మధ్య గ్రీకు అక్షరమైన డెల్టా (A) ఆకారంలో ఒండ్రుమట్టి ద్వారా ఏర్పడిన మైదానాలను డెల్టా మైదానాలు అంటారు.
- గోదావరి, కృష్ణా డెల్టాల మధ్యలో పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలలో కొల్లేరు సరస్సు వుంది.
- ఇది మంచి నీటి సరస్సు, ఈ సరస్సు గుండా తమ్మిలేరు, బుడమలేరు, రామిలేరు, ఉప్పుటేరు అనే చిన్న నదులు ప్రవహిస్తున్నాయి.
- ఉత్తర తీరమైదానంలో విశాఖ పట్టణానికి దక్షిణంగా సముద్ర తీరం వెంబడి యారాడ కొండ చరియలు, డాల్ఫినోస్ కొండలు విస్తరించి వున్నాయి. ఇవి విశాఖ పట్నం ఓడ రేవుకు తుఫాన్ల నుండి అలల తాకిడి నుంచి రక్షిస్తున్నాయి.
- నెల్లూరు జిల్లాలో పెన్నా నది ఏర్పరిచిన చిన్న డెల్టా మైదానం ప్రసిద్ధి. ఇది ిన్నదిగా ఉన్నప్పటికి తూర్పు కనుమల కన్నా వెడల్పుతో విస్తరించి వున్నది.
- ఉత్తర కోస్తా ఆంధ్రలో వంశధార, నాగావళి, శారదా లాంటి నదులతో తీర మైదానం విరాజిల్లుతున్నది. తూర్పు తీరం వెంబడి అక్కడక్కడ ఎత్తయిన ఇసుక తిన్నెలు క్షార జలంతో కూడిన బురద భూములు కూడా కనిపిస్తాయి.
- నదీ ముఖద్వారాల వద్ద డెల్టా మైదానాలలో ఉప్పునీటి ప్రాంతాలలో మడ అడవులు కూడా విస్తరించి వున్నాయి.

**ఉదా:** తూర్పు గోదావరి జిల్లాలోని 'కోరంగి' ప్రాంతం మడ అడవులకు ప్రసిద్ధి. నెల్లూరు జిల్లాలో పెన్నానది ముఖద్వారంలలో పులికాట్ సరస్సు అనే ఉప్పునీటి సరస్సు ఉంది.

- ఇది తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దులలో విస్తరించి ఉంది. మొత్తం పైన ఎక్కువ భాగం ఆంధ్రప్రదేశ్ లోని ఉత్తర, మధ్య, దక్షిణ తీర మైదానాలు సారవంతమైన డెల్టా భూములతో కూడుకుని అనేక పంటలతో అధికోత్పత్తికి తోడ్పడుతున్నాయి.

- ఆంధ్రా తీర ప్రాంతంలో కొల్లేరు, పులికాట్ సరస్సు ప్రసిద్ధి గాంచినవి. కాలేరు. కృష్ణా గోదావరి డెల్టాల మధ్య మంచం సరస్సు కాగా, పులికాట్ నెల్లూరు తిరం లోని ఉప్పునీటి లెగూన్ సరసు, విశాల తీరప్రాంతంలో గంగవరంలో కేవ్స్ మరియు విశాఖపట్నంలో గల డాల్ఫిన్, రాస్ భృగువులకు రాజమండ్రి సమీపంలో సిట్ (కొడవలి అంత ప్రసిద్ధి. రామకృష్ణా బిచ్, భీమిలి బీచ్, మైపాడు బీచ్ లాంటి ప్రసిద్ధి గాంచిన బీచు కూడా వున్నాయి

  **అతి పొడవైన తీరం గల జిల్లాలు** 1. శ్రీకాకుళం 200 కి.మీ. 2. ఎపిఎస్ నెల్లూరు 169 కి.మీ. 3. తూర్పు కి.మీ.లు 4. విశాఖపట్నం 136 కి.మీ.

  అతి తక్కువ పొడవైన తీరం గల జిలాలు: పశిమ గోదావరి 20కి.మీ 2 విజయనగరం 29 కి.మి. 43 కి.మీ.లు.

**2. తూర్పు కనుమలు:**

- ఇది ఆంధ్రప్రదేశ్ లో బంగాళా ఖాతానికి సమాంతరంగా ఇంచుమించు ఈశాన్యం నుండి నైరుతీ వైపు విస్తరించి ఉన్నాయి.
- ఇది శ్రీకాకుళం లో ఒడిశా బోరు నుండి చితూరు జిల్లాలోని తమిళనాడు బోరరు వరకు రాష్ట్రంలో విస్తరించి వున్నాయి. ఇవి ఉత్తరాన ఎత్తయిన కొండలతో చేధించబడి, విభజించిన గొలుసు వరసలాగా విస్తరించి వున్నాయి.
- ఇవి పశ్చిమ కనుమలలాగా అవిచ్ఛిన్నంగా కాకుండా విచ్ఛిన్నమై అనేక చోట్ల తెంపులు కలిగి ఉన్నాయి.
- గోదావరి, కృష్ణా నదుల మధ్య పెద్ద తెంపు కలిగి వుంది. ఉత్తర శాఖలో ఈ కనుమలు 60-70 కి.మీ.ల వెడల్పుతోనూ సగటుగా 1200 మీ. ఎత్తులో విస్తరించి ఉన్నాయి.
- ఇవి ముఖ్యంగా చార్నొకైట్, కొండా లైట్ శిలలతో ఏర్పడి వున్నాయి. ఇవి సముద్రానికి దాదాపుగా 10కి.మీ. దూరంలో విస్తరించి ఉన్నప్పటికీ విశాఖపట్నం ముందుకు చొచ్చుకుని డాల్ఫిన్ నోస్ కొండ సముద్రానికి అతి దగ్గరలో ఉంటుంది.
- డాల్ఫినోస్ కొండ ఎత్తు 335 మీ. మాత్రమే. తూర్పు గోదావరి, ఖమ్మం జిల్లాల మధ్యలో ఉన్న పాపికొండల్లో గోదావరి నది 185-274 మీ. ఇరుకు మార్గంలో కొండలను తొలచుకొని ప్రవహిస్తున్నది. ఈ లోయనే 'బైసన్ గార్డు' అంటారు.
- గోదావరి నదికి ఉత్తరాన ఉన్న తూర్పు కనుమలు భారీగాను, ఎత్తుగానూ ఉంటాయి. వీటిని "తూర్పు శ్రేణులు" అని అంటారు. కృష్ణానది దక్షిణాన ఇవి ఎత్తు తగ్గి, విచ్ఛిన్నంగా అవశిష్ట పర్వతాలుగా ఉంటాయి వీటిని “కడప శ్రేణులు" అని అంటారు.

**తూర్పు కనుమల్లోకెల్లా ఎత్తయిన శిఖరాలు:**

1. జిందగడ శిఖరం విశాఖలోని అరుకు వ్యాలీలో వుంది. దీని ఎత్తు 1690 మీ.
2. అరోయ శిఖరం విశాఖలోని చింతపల్లి పర్వతాలలో ఉంది. దీని ఎత్తు 1680 మీ.
3. మహేంద్రగిరి కొండశ్రీకాకుళం-ఒడిశా సరిహద్దులో దీని ఎత్తు 1501మీ.

**తూర్పు కనుమలకు క్రింది ప్రాంతీయ పేర్లు వున్నాయి.**

| క్రమ సంఖ్యజిల్లాలు | ప్రాంతీయ పేర్లు |
|---|---|
| 1. శ్రీకాకుళం | మహేంద్ర గిరులు |
| 2. విశాఖపట్నం | సింహగిరి కొండలు, బాల కొండలు, యారాడ, కొండలు, డాల్ఫిన్నోస్ కొండలు |
| 3. గోదావరి జిల్లాలు | పాపి కొండలు /దూమ కొండలు |
| 4. కృష్ణా | కొండపల్లి కొండలు / మొగల్రాజపురం కొండలు, ఇంద్రకీలాద్రి కొండలు |
| 5. గుంటూరు | కొండవీటి కొండలు / గవి కొండలు / వినుకొండలు / నాగార్జున కొండలు/ బెల్లం, కొండలు /మంగళగిరి కొండలు |
| 6. ప్రకాశం | చీమకుర్తి కొండలు |
| 7. ప్రకాశం & నెల్లూరు | ఎర్రమల కొండలు / వెలుగొండలు |
| 8. కర్నూల్ | నల్లమల కొండలు |
| 9. చిత్తూరు | శేషాచల కొండలు (తిరుపతి) / ఆవులపల్లి, కొండలు / హార్స్ కొండలు (ఏనుగు మల్లమ్మ కొండలు) |
| 10. కడప | పాల కొండలు, శేషాచల కొండలు, వెంకట గిరి కొండలు |

11. అనంతపురం మడకసిరి కొండలు, మల్లప్ప కొండ, పెనుగొండలు

తూర్పు కనుమలు కృష్ణా నదికి దక్షిణాన తక్కువ దట్టంగా రెండు శాఖలుగా విస్తరించి వున్నాయి.

A) లోపలి శాఖను ఎర్రమల కొండలు, శేషాచల కొండలు, పాలకొండలు గాను,

B) వెలుపలి శాఖను నల్లమల కొండలు, వెలికొండల గాను విస్తరించి వున్నాయి.

**3. పీఠభూమి ప్రాంతం:**

- ఇది దక్కన్ పీఠభూమిలో కొంతభాగం మాత్రమే. ఇది కర్నూల్, కడప, అనంతపురం, చిత్తూరులో కొంత భాగంలలో విస్తరించి ఉన్నది.
- ఇది తూర్పునకు వాలి వున్నది.
- ఇది సముద్ర మట్టానికి 150 మీ. నుండి 600 మీటర్లు నిమ్నోన్నతాలలో విస్తరించి ఉంది.
- ఇది అతి పురాతన ఆర్కియన్ నీస్ శిలలు, మరియు గ్రానైట్, బాసాల్ట్ శిలల మిశ్రమాలతో ఏర్పడి వున్నాయి.
- ఈ ప్రాంతం గ్రానైట్, నీస్ శిలల నుండి ఏర్పడిన ఎర్ర ఇసుక రేణువులు, బాసాల్ట్ శిలల నుండి ఏర్పడిన నల్ల ఇసుక రేణువులతో ఉపరితలం కనిపిస్తుంది.
- నల్ల, ఎర్ర కొండలతోనూ, ఏడాదిలో ఎక్కువ భాగం ఎండిపోయే వాగులు, నదులు, చిన్నచిన్న లోయలు, చెరువులతో నేల ఆవరించబడి వున్నది.
- ఈ విధంగా ఆంధ్రప్రదేశ్ విభిన్న ఆకారలతో సాధారణ భూ స్వరూపాలైన పర్వతాలు, పీఠభూములు, మైదానాలు ఆవరించి వున్నది.

**కొన్ని ముఖ్యమైన బీచు:**

దేశంలో రెండో అతి పొడవైన తీరం గల రాష్ట్రం మనది. అనేక ప్రకృతి సుందర ప్రదేశాలతో పాటు తీరం వెంబడి ఆహ్లాదాన్నిచ్చే అనేక బీచు విస్తరించి వున్నాయి.

**ఎక్కువగా పర్యాటకులను ఆకర్షిస్తున్న వాటిలో ప్రముఖ బీచు:**

రామకృష్ణ బీచ్ : విశాఖపట్నంలో వుండి అత్యంత రద్దీగల బీచ్ గా జాతీయస్థాయిలో పేరు పొందింది.

ఋషికొండ బీచ్ : ఇది కూడా విశాఖపట్నంలో ప్రముఖ బీచ్. ఒకవైపున కొండలు ఆవరించి ఆహ్లాదకరంగా వుంటుంది.

భీమిలి బీచ్ : విశాఖపట్టణానికి 20 కి.మీ. దూరంలో విస్తరించి వున్న చక్కని బీచ్. ఇక్కడ లైట్ హౌజ్, ఫ్రెంచ్ వారి సమాధులు, ఎర్రమట్టి దిబ్బలు దగ్గరలోనే వుండి పర్యాటకులను ఆకర్షిస్తుంది. గోస్తనీ నది ఈ ప్రాంతంలోకలుస్తుంది. సినిమా షూటింగ్లు కూడా తరచుగా జరుగుతుంటాయి.

యారాడ బీచ్ : ఇది విశాఖపట్నానికి 15 కి.మీ. దూరంలో వుంది. యారాడ కొండలు సమీపంలోనే వున్నాయి.

లాసెన్స్ బీచ్ : విశాఖపట్నంలో గల మరొక బీచ్. ఇది సముద్రకెరటాల పై ఆడే "సర్ఫింగ్" ఆటకు అనుకూలమైనది.

బారువా బీచ్ : ఇది శ్రీకాకుళం జిల్లాలో వుంది. మహేంద్ర తనయ నది ఇక్కడ కలుస్తుంది. సూర్యోదయ, సూర్యాస్తమయ సమయాలలో ఇక్కడ చాలా ఆహ్లాదకరంగా వుంటుంది.

కళింగపట్నం బీచ్ : ఇది కూడా శ్రీకాకుళంలో విస్తరించి ఉంది. అత్యంత చరిత్ర కలది. ఇక్కడ బ్రిటీష్ కాలం నాటి లైట్ హౌజ్ మరియు మైనర్ పోర్టుగా కొనసాగేది.

భావనపాడు బీచ్ : ఇది కూడా శ్రీకాకుళం జిల్లాలోని టెక్కలి పట్టణానికి దగ్గరలో ఉంది. ఇక్కడ నిర్మాణంలో ఆగిపోయిన ఫిషింగ్ హార్బర్ పర్యాటకులు సేదతీరడానికి అనువుగా ఉంది.

మంగినపూడి బీచ్: ఇది కృష్ణా జిల్లాలో విస్తరించి ఉంది. సముద్ర స్నానానికి అనుకూలంగా ఉంటుంది. 2004 సునామీలో కొంత నష్టపోయింది.

సూర్యలంక బీచ్ : గుంటూరు జిల్లాలోని బాపట్ల కు సమీపంలో ఉంది.

ఉప్పాడ బీచ్ : తూర్పు గోదావరి జిల్లాలో కాకినాడకు 5 కి.మీ. దూరంలో ఉంది. ఇది ఫ్యామిలీ గేట్వే గా ప్రసిద్ధి చెందింది. స్నానానికి, క్రికెట్, ఫుట్ బాల్ లాంటి ఆటలకు అనుకూలంగా వుంటుంది.

వాకాలపూడి బీచ్ : ఇది కూడా కాకినాడకు దగ్గరలో ఉంది. దీనిని ఎన్టీఆర్ బీచ్ అని కూడా అంటారు. గ్రూప్ అడవులు ఇక్కడ కనువిందు చేస్తాయి. కాకినాడ్ బీచ్ ఫెస్టివల్ ఇక్కడ జరుగుతుంది.

వాడరేవు బీచ్ : ప్రకాశం జిల్లా చీరాలకు 5 కి.మీ. దూరంలో వుంది. ఇది సూర్యోదయం మరియు సూర్యాస్తమయ కాలంలో మంచి అనుభూతిని కలిగిస్తుంది.

మైపాడు బీచ్ : నెల్లూరు జిల్లాలో ఉంది. ఇది గోల్డెన్ సాండ్ తో కూడిన బీచ్.

తుమ్మలపెంట బీచ్ : నెల్లూరు జిల్లాలో కావలికి దగ్గరగా ఉంది. ఇక్కడ తాటి పొదలు ఎక్కువగావిస్తరించి కనువిందుచేస్తాయి.

పేరుపాలెం బీచ్ : పశ్చిమ గోదావరి జిల్లాలో ఉంది. తీరంలోనే వేలంగిణి మాత చర్చ్ పేరెన్నిక గన్నది.


మోటుపల్లి బీచ్ : ప్రకాశం జిల్లాలో ఒంగోలుకు 45 కి.మీ. దూరంలో విస్తరించి ఉంది. అనేక రాజవంశాలు ఈ ఓడరేవును ఉపయోగించుకున్నాయి. ఇది బౌద్ధ స్థూపాలకు ప్రసిద్ధి.

కొత్తపట్నం బీచ్ : ఒంగోలుకు సమీపంలో గల ఆహ్లాదకరమైన బీచ్, ఇది పిక్నిక్ లకు (వనభోజనాలకు) అనుకూలంగా వుంటుంది.వ్యాపారపరంగా పేరెన్నికగన్నది.




# Learn With India's Top Educators

Live Classes | Test Series | eBooks | Video Courses




**STUDY**
ON THE GO
WITH **ADDA247** APP

Scan & Download Adda247 App

Adda247 BANKERS

**Adda247**

SUBSCRIBED

HOME | VIDEOS | PLAYLISTS | COMMUNITY | CHANNELS | ABOUT

**Visit:** adda247.com
For any information, mail us at
**support.publication@adda247.com**

**₹ 199/-**